# DD9 వార్త

తెలుగు దినపత్రిక

శుక్రవారం, అక్టోబర్ 24, 2025

## సింగరేణి బాస్ బలరామ్ శ్రాంతి లేని సాహో అభివృద్ధి రథసారథి!

- కర్తవ్య నిర్వహణకు ప్రమాదం బ్రేకులు వేసినా...
- ప్రమాదం చేసిన గాయాలు నొప్పిపుట్టిస్తున్నా...
- విశ్రాంతికే రెస్ట్ ఇచ్చి... శ్రమయేవ పూజ్యతే" నినాదానికి నిలువెత్తు నిదర్శనం

6లో









## సోనియమ్మ తప్ప తెలంగాణ సోయి లేదు

హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్‌లో వీవోఏలు గురువారం చేపట్టిన ఆందోళనలో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మద్దతుగా నిలిచి పాల్గొన్నారు.. ముఖ్యమంత్రికి సోనియమ్మ తప్ప తెలంగాణ సోయి లేదని, జై తెలంగాణ అనకుండా జై సోనియమ్మ అంటున్నాడన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తదనే నమ్మకం లేదు.. అందుకే ఇష్టానుసారంగా హామీలు ఇచ్చారని.. ఇప్పుడు విస్మరించారన్నారు. వీవోఏల హక్కుల సాధన కోసం తాను లాఠీ దెబ్బలు తినేందుకైనా సిద్ధమని కవిత స్పష్టం చేశారు.. వీవోఏల జీతం రూ. 8 వేల నుంచి రూ. 26 వేలకు పెంచాలని వీవోఏల త్యాగం, సేవలు అమోఘం అన్నారు. వారిని నిర్లక్ష్యం చేయడం అన్యాయం" అని కవిత హితవు పలికారు. ఎన్నికల్ల ముందు కాంగ్రెస్ పార్టీ వీవోఏల వేతనం పెంచుతామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ వాగ్దానాన్ని విస్మరించిందన్నారు. కవిత ఎంట్రీతో ఉద్యమం మరింత ఊపందుకుంది.

- హైదరాబాద్, (డిడి9 వార్త)

- జై తెలంగాణ అనకుండా జై సోనియమ్మ అంటున్నాడు
- కాంగ్రెస్ అధికారంలోకి వస్తామన్న నమ్మకం లేదు
- అందుకే ఇష్టానుసారంగా హామీలు ఇచ్చారు
- వీఓఏల కోసం లాఠీ దెబ్బలు తినేందుకైనా సిద్ధమే
- ఇందిరా పార్క్ ధర్నాలో రేవంత్ పై కవిత సెన్సేషనల్ కామెంట్స్
- కవిత ఎంట్రీ తో ఊపందుకున్న ఉద్యమం
- స్పెషల్ ఎట్రాక్షన్ గా కవిత

2లో

## భద్రాచలం ప్రభుత్వ ఆస్పత్రిలో అద్భుతం



- 5 కేజీల "బాల భీముడి" కి జన్మనిచ్చిన తల్లి
- షుగర్ లెవెల్స్ ఎక్కువగా ఉన్నా విజయవంతమైన సిజేరియన్
- తల్లి, బిడ్డ క్షేమం.. సూపర్డెంట్ ముదిగొండ రామకృష్ణ

8లో



7లో

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి సీపీఐ(ఎం) వినతి పత్రం

- ఇసుక లారీలను నివారించి జాతీయ రహదారిని పునర్మించాలి
- ఏజెన్సీలో జనజీవనం స్తంభించిపోతున్నా స్పందించరా?
- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆగ్రహం
- జాతీయ రహదారిని పునర్మించకుంటే ప్రజా తిరుగుబాటు తప్పదు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు
- పరిస్థితి ఇంత దారుణంగా ఉన్న విషయం మా దృష్టికి రాలేదు
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హామీ

## రక్తదానం ప్రాణాలను కాపాడే పవిత్ర కర్తవ్యం

- మంథని పోలీస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం
- సమాజాభివృద్ధికి, నేర నియంత్రణకు యువత పోలీస్‌తో భాగస్వామ్యం కావాలి
- డీసీపీ కరుణాకర్, ఏసీపీ మడత రమేష్

6లో








# సోనియమ్మ తప్ప తెలంగాణ సోయి లేదు

- జై తెలంగాణ అనకుండా జై సోనియమ్మ అంటున్నాడు
- కాంగ్రెస్ అధికారంలోకి వస్తామన్న నమ్మకం లేదు
- అందుకే ఇష్టానుసారంగా హామీలు ఇచ్చారు
- వీఓఏల కోసం లాఠీ దెబ్బలు తినేందుకైనా సిద్ధమే
- ఇందిరా పార్క్ ధర్నాలో రేవంత్ పై కవిత సెన్సేషనల్ కామెంట్స్
- కవిత ఎంట్రీ తో ఊపందుకున్న ఉద్యమం
- స్పెషల్ ఎట్రాక్షన్ గా కవిత

**హైదరాబాద్,అక్టోబర్ 23,(డిడి9 వార్త):** హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్ లో వీవోఏలు గురువారం చేపట్టిన ఆందోళనలో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మద్దతుగా నిలిచి పాల్గొన్నారు ముఖ్యమంత్రి కి సోనియమ్మ తప్ప తెలంగాణ సోయి లేదని,జై తెలంగాణ అనకుండా జై సోనియమ్మ అంటున్నాడని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తదనే నమ్మకం లేదు అందుకే ఇష్టానుసారంగా హామీలు ఇచ్చారు ఇప్పుడు విస్మరించారని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. వీవోఏల హక్కుల సాధన కోసం తాను లాఠీ దెబ్బలు తినేందుకైనా సిద్ధమని కవిత స్పష్టం చేశారు వీవోఏల జీతం రూ.8 వేల నుంచి రూ.26 వేలకు పెంచాలని వీవోఏల త్యాగం, సేవలు అమోఘం అన్నారు వారిని నిర్లక్ష్యం చేయడం అన్యాయం" అని కవిత హితవు పలికారు. ఎన్నికల్ల ముందు కాంగ్రెస్ పార్టీ వీవోఏల వేతనం పెంచుతామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ వాగ్దానాన్ని విస్మరించిందని ఆమె మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి అధికారంలోకి వస్తామన్న నమ్మకం లేదు అందుకే ఇష్టానుసారం హామీలు ఇచ్చారని అనుకోకుండా అధికారంలోకి వచ్చి ఇప్పుడు ఇచ్చిన మాటలు మరచిపోయారు" అంటూ ఆమె ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన కవిత రేవంత్ రెడ్డికి ఒక్క సోనియమ్మ తప్ప తెలంగాణ సోయి లేదని జై తెలంగాణ అనకుండా జై సోనియమ్మ అంటున్నాడు అంటూ మండిపడ్డారు సోనియమ్మ కాదు "జీతాలు పెంచాలంటూ ధర్నా చేస్తున్న ఈ తల్లులను చూడాలి" అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. విఒఏ లు సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ లలోని 64 లక్షల మంది మహిళలకు రూ.20 వేల కోట్ల రుణాలు అందించటంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇంతటి సేవ చేస్తున్న వారికి సరైన వేతనం ఇవ్వకపోవడం అవమానం. యూనిఫాం లేకుండా పనిచేయడం గౌరవానికి తక్కువ చేస్తుంది అని ఏడాదికి రెండు జతల యూనిఫాంలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసేరు . వీవోఏల ఆందోళనలకు జాగృతి పూర్తి మద్దతు ఇస్తుందని, "ఈ ప్రభుత్వం మోసపూరితంగా మహిళల హక్కులను దోచుకుపోతోందని అన్నారు రూ.2500 సహాయం ఇవ్వలేదు, పెన్షన్ పెంపు నిలిచిపోయింది. కాంగ్రెస్ పార్టీ వారికే ఇళ్లు ఇస్తోంది. తెలంగాణలో ప్రతి పేదవారికి ఇళ్లు ఇవ్వాల్సిందే" అని కవిత డిమాండ్ చేశారు. మహిళల పట్ల ప్రభుత్వ వైఖరిపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఈ ప్రభుత్వం "మొండి, మతిమరుపు, మోసపూరిత ప్రభుత్వం అంటూ ఆడబిడ్డలను ఇబ్బంది పెడితే ఊరుకొనేది లేదని హెచ్చరించారు వారి కోసం ఎలాంటి కార్యాచరణ తీసుకున్నా నేను ముందుంట అన్నారు . ధర్నాలో పాల్గొన్న కవిత వీవోఏలు "జీతం పెంచాలి - గౌరవం ఇవ్వాలి" అంటూ నినాదాలు చేస్తూ ఆందోళన కొనసాగించారు.







# డ్రైవర్ ఉద్యోగాలు పొంది జీవితంలో స్థిరపడాలి

- **ఐటీడీఏ పీఓ బి.రాహుల్**
- **శిక్షణ పూర్తిచేసిన గిరిజన యువకులకు సర్టిఫికెట్ల అందజేత**

**భద్రాచలం, అక్టోబర్ 23 (డిడి9 వార్త)**

ఐటీడీఏ వైటీసీ ద్వారా లైట్ మోటార్ వెహికల్ (ఎల్ఎంవి), వరంగల్ జోనల్ డ్రైవింగ్ ట్రైనింగ్ కాలేజీలో హెవీ మోటార్ వెహికల్ (హెచ్ఎంవి) డ్రైవింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న నిరుద్యోగ గిరిజన యువకులు సమయాన్ని వృథా చేయకుండా వెంటనే వివిధ సంస్థలను సంప్రదించి డ్రైవర్ ఉద్యోగాలు పొందాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సూచించారు.

గురువారం నాడు తన ఛాంబర్‌లో, హెచ్ఎంవి శిక్షణ పూర్తి చేసుకున్న గిరిజన యువకులతో ఆయన మాట్లాడారు. వారి శిక్షణ అనుభవాలను అడిగి తెలుసుకున్న అనంతరం, వారికి శిక్షణకు సంబంధించిన ధ్రువపత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా పీఓ బి రాహుల్ మాట్లాడుతూ, నెల రోజులపాటు వైటీసీలో డ్రైవింగ్ శిక్షణ, ఆపై వరంగల్‌లో హెచ్ఎంవీ శిక్షణ తీసుకోవడం ద్వారా డ్రైవింగ్‌పై పూర్తి అవగాహన వచ్చి ఉంటుందని తెలిపారు.

**లైసెన్సుల మంజూరుకు కృషి**

పూర్తిస్థాయిలో డ్రైవింగ్ నేర్చుకున్న గిరిజన యువకులకు భద్రాద్రి కొత్తగూడెం మరియు భద్రాచలంలోని ఆర్టీవో కార్యాలయాల ద్వారా డ్రైవింగ్ లైసెన్సులు అందించడానికి కృషి చేస్తానని, ఈ లైసెన్సులను యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డ్రైవర్ ఉద్యోగాలు విమానాశ్రయాలు, నవత ట్రాన్స్‌పోర్ట్, సింగరేణి బొగ్గు గనుల వంటి పెద్ద సంస్థల్లో ఎక్కువగా లభిస్తాయని, అటువంటి సంస్థల ప్రతినిధులను సంప్రదించి ఉద్యోగాలు పొందాలని వారికి దిశానిర్దేశం చేశారు.

**వ్యక్తిగత భద్రత ముఖ్యం**

యువకులంతా రెండు, మూడు నెలల్లో ఏదో ఒక కంపెనీలో డ్రైవర్ ఉద్యోగంలో స్థిరపడినట్లుగా తన దృష్టికి రావాలని ఆకాంక్షించారు. ఉద్యోగం పొందిన తర్వాత వ్యక్తిగత రక్షణతో పాటు ప్రజల మరియు కుటుంబ సభ్యుల రక్షణను దృష్టిలో పెట్టుకొని చాలా జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని, డ్రైవింగ్ చేసే సమయంలో ఎటువంటి మత్తు పదార్థాలు తీసుకోరాదని, డ్రంకన్ డ్రైవ్‌కు దూరంగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ యువకులను ఆదర్శంగా తీసుకుని మరిన్ని గిరిజన యువత డ్రైవర్ శిక్షణకు ముందుకు వస్తే, వారికి తప్పకుండా శిక్షణ అందించి జీవనోపాధి కల్పనకు కృషి చేస్తామని పీఓ రాహుల్ హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్ రాజ్, జేడీఎం హరికృష్ణ, వివిధ మండలాల నుంచి వచ్చిన గిరిజన యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం ప్రాకారం అభివృద్ధి పనుల పరిశీలన

- **జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**మంగపేట, అక్టోబర్ 23(డిడి9వార్త)**



మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ అభివృద్ధి పనులలో వేగం పెంచి, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.

గురువారం ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఆర్ అండ్ బి ఈ ఎన్ సి మోహన్ నాయక్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మేడారం దేవాలయం అభివృద్ధి పనులను మాస్టర్ ప్లాన్ ప్రకారం గేట్ పిల్లర్ల ఏర్పాటు చేయాలని, నాణ్యత లోపించకుండా స్టీల్, సిమెంట్ తో పుట్టింగ్ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలను చేశారు. ప్రతి రోజు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, ఆర్ ఆండ్ బి ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్, ఎండోమెంట్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సినీ హీరో ప్రభాస్ పుట్టినరోజు అభిమానుల రక్తదానం

- **సేవా గుణం చాటుకున్న యువత**

**భద్రాచలం, అక్టోబర్ 23 (డిడి9 వార్త):**



సినీ హీరో ప్రభాస్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని భద్రాచలంలోని యువ అభిమానులు తమ అభిమానాన్ని కేవలం థియేటర్లకే పరిమితం చేయకుండా, సామాజిక సేవ వైపు మళ్లించి ఆదర్శంగా నిలిచారు. స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పది మంది అభిమానులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సేవా కార్యక్రమానికి పట్టణ ట్రాఫిక్ ఎస్.ఐ. తిరుపతిరావు, పట్టణ ఎస్.ఐ. సతీష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "హీరోల అభిమానులు కేవలం వినోదానికే కాకుండా, ఇలా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం ద్వారా యువతకు స్ఫూర్తిగా నిలిచరని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాగే మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని" వారు అభినందించారు. రక్తదానం చేసిన అభిమానులు మాట్లాడుతూ, గతంలోనూ అనేకసార్లు ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేసి వారిని కాపాడామని, ఇలా రక్తదానం చేయడం తమకు ఎంతో సంతృప్తినిచ్చిందని తెలిపారు. తమలాగే ప్రతి ఒక్క హీరో అభిమాని రక్తదానాలు చేసి 'ప్రాణదాతలు' కావాలని కోరారు. మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మురళి మాట్లాడుతూ, ప్రభాస్ జన్మదినం సందర్భంగా రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన అభిమానులను అభినందించారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు. ప్రతి హీరో అభిమానులు తమ అభిమాన నటుల జన్మదినం సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన కోరారు. ఈ రక్తదాన శిబిరంలో కరుకు శివకుమార్, ఉడతా సందీప్ రెడ్డి, ప్రభు కుమార్, లోకి, హృదయ్, వినయ్, వెంకీ సహా పలువురు ప్రభాస్ అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# భగినీ హస్త భోజనం

**మంగపేట, అక్టోబర్ 23(డిడి9వార్త)**

దీపావళి పండుగ వెళ్లిన రెండో రోజు చేసుకుంటారు. సోదరులను ఇంటికి పిలిచి వారి నుదుట బొట్టు పెట్టి కండువా కప్పి హారతి ఇచ్చి మిఠాయిలు తినిపించి అక్కా చెల్లెల్లు వారికీ శుభాకాంక్షలు తెలుపుతారు. తమ సోదరులు ఆరోగ్యంగా ఉండాలని దేవుడిని ప్రార్థిస్తారు. కార్తీక మాసం అనగానే చన్నీటి స్నానాలు శివాలయాల్లో అభిషేకాలు ఉపవాసాలు కనిపిస్తాయి. భక్తుల హృదయాల్లో కార్తీక మాసం అంతగా పెనువేసుక పోయింది. అందుకే కార్తీక మాసాన్ని మించిన మాసం మరొకటి లేదని శాస్త్రాలు చెపుతున్నాయి. ఒకే కడుపున పుట్టిన బిడ్డ ల మధ్య సహజ జన్మ బందాన్ని జన్మ జన్మ ల బందంగా తీర్చి దిదేం దుకు పునాదిగా అవసరమైన హృదయ బంధాల్ని కూడా ఈ మాసం బాల పరుస్తుంది. ఈ క్రమంలో ఏర్పడిన ఆచారమే... భగినీ హస్త భోజనం.అందుకే పది సంవత్సరాలు నుండి మా అక్కలు చెల్లెలు ఇంటికి నన్ను పిలిచి స్వీట్లు తో విందు ఏర్పాటు చేస్తారు.నాకు ఎంతో ఆనందంగా ఉంటుందని తెలిపారు..





## కాళేశ్వరం లో కార్తీకమాసం సందర్భంగా భక్తుల సందడి

**కాటారం అక్టోబర్ 23 ( డి డి 9 వార్త )**

శ్రీ కాళేశ్వర ముక్తీశ్వరా స్వామి వారి ఆలయం లో కార్తీక మాసం సందర్భంగా భక్తుల రద్దీ పెరిగింది. ముందుగా భక్తులు గోదావరి తీరం లో స్నానం చేసి గోదావరి మాతకు ప్రత్యేక పూజలు చేసి, దీపాలు వాదిలారు. అక్కడి నుండి ఆలయం కు వచ్చి ఆలయం లో స్వామి వార్లకు ప్రత్యేక అభిషేక పూజలు చేసి, పార్వతి అమ్మవారిని దర్శనం చేసుకొని, ఆలయం లో ఉన్న ఉసిరి చెట్టు వద్దా కార్తీక దీపాలు వెలిగించి,అర్చకులకు దీపధానం చేసారు.



## కార్యకర్తల కుటుంబాలకు అండగా కాంగ్రెస్ పార్టీ

- **మృతుల కుటుంబాలను పరామర్శించి వారి దశ దిన కర్మలకు ఆర్థిక సహాయంగా 30000/- రూపాయలు అందించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి ,**

**తాడ్వాయి (అక్టోబర్ 23డిడి9వార్త ) :-**

రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు లింగాల గ్రామానికి చెందిన ఊకే సారయ్య , ఆగబోయిన మల్లేష్ ఇటీవల కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబాలను పరామర్శించి వారి దశ దిన కర్మలకు ఆర్థిక సహాయంగా వారి కుటుంబాలకు 10000/ రూపాయలు అందించారు.

( అదేవిదంగా ) బంధాల గ్రామానికి చెందిన కురుసం నర్సయ్య గారు ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి , వారి దశ దిన కర్మకు ఆర్థిక సహాయంగా 5000/ అందించారు. మరియు అల్లిగూడెం గ్రామానికి చెందిన గుమ్మడి జగ్గారావు గారు ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయంగా 5000/ ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ రాబోయే రోజులలో మీకు ఎలాంటి ఆపద వచ్చినా కాంగ్రెస్ పార్టీ మరియు మంత్రీ సీతక్క గారు అండగా ఉంటానని హామీ ఇచ్చారని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరెం లచ్చు పటేల్ , సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్ర కోల తిరుపతి , మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర , బీసీ సెల్ మండల అధ్యక్షులు (సింగిల్ విండో డైరెక్టర్) యాశాడపు మల్లయ్య , సీనియర్ నాయకులు అగబోయిన రామయ్య , ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మంకిడి ప్రశాంత్ , గ్రామ కమిటీ అధ్యక్షులు సిద్ధబోయిన శ్రీను , మండల నాయకులు ఊకె పోతురాజు , ఊకె మౌనిక నాగేశ్వర్ రావు , ఊకె కృష్ణ , ఊకె నాగేష్ , రవి , సమ్మయ్య , నారాయణ , గుమ్మడి మల్లేష్, కురుసం సమ్మయ్య , కురుషం అర్జున్ , సుతారి నారాయణ , తదితర నాయకులు పాల్గొన్నారు.

# బీసీలకు రాజ్యాధికారం రావాలి

- **అధ్యక్షులు గా కోడెల నరేష్**
- **ప్రధాన కార్యదర్శి గా ఎగ్గడి అర్జున్**

**మంగపేట:అక్టోబర్23(డిడి9వార్త)**



మండలంలో బీసీ మండల ఐక్యవేదిక పురుడుపోసుకుంది తెలంగాణ రాష్టంలో బీసీ లకు 42శాతం రిజర్వేషన్ కల్పించి ఎన్నికలకు వెళ్లే సమయంలో భారత రాజ్యాంగంలో కొన్ని సమస్యలు పట్టుకొని ఇతర కులాలకు చెందిన నాయకులు కోర్టుల స్టే ద్వారా బీసీ కులాలకు చెందిన వారందరికీ తీవ్ర నష్టం కలిగించారు దింతో తెలంగాణ ప్రభుత్వం స్థానిక ఎన్నికలను నిలుపుదల చేసింది బీసీ కులాలకు 42శాతం రిజర్వేషన్ మన వాటా మనకు ఇవ్వమంటే బీసీ కులాలకు చెందిన మనందరిని రాజకీయంగా ముందుకు వెళ్లకుండా అగ్ర కులాలు నాయకులు మనల్ని అణిచివేసె ధోరణిలో ఉన్నారు మన ఆత్మ కొరకు మన హక్కులను సాధించుట కొరకు జాతీయ బీసీ నాయకులు అర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు తెలంగాణ రాష్టంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చెయ్యాలంటే అది ఉద్యమాలతో సాధ్యం మా వాటా మాకు దక్కాలి అని తెలంగాణ ఉద్యమం చేసినట్లుగానే బీసీ 42శాతం రిజర్వేషన్ సాధించే దిశగా అడుగులు వెయ్యాలని మండలంలో 25గ్రామ పంచాయతీ లలో సబ్బండా బీసీ కులాలకు చెందిన సుమారు 100 మంది తో నాయకులు ఒక్కటై గురువారం మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసుకొని మంగపేట బీసీ ఐక్యవేదిక కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండల అధ్యక్షులు గా కోడెల నరేష్ ప్రధాన కార్యదర్శిగా ఎగ్గడి అర్జున్ ఎన్నుకున్నారు కొద్దీ రోజులలో మండల పూర్తి కమిటీతో పాటు విది విధానాలు ప్రకటించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో బీసీ కులాల సభ్యులు గాదె శ్రీనివాస చారి తాళ్లూరి మధుకర్ ఎంబటి నవీన్ లోడే కృష్ణ చిలకమర్రి రాజేందర్ పోకల శ్రీకాంత్ సాంబశివరావుగౌడ్ లిక్కి రమేష్ ఉజ్వల చారి నూతులకంటి రాజు మునిగేలా నరేష్ నూతి వెంకటేశ్వర్లు బండపెల్లి నర్సయ్య గుండు సరోజన రాచకొండ గణేష్ వీరవేణి రమేష్ ఉజ్వల చారి కళల రాంబాబు తోట తిరుపతి సాంబులు అన్నారపు శివయ్య కర్రీ శ్రీనివాస్ నక్క యాకయ్య చిప్ప నరేష్ పాల్గొన్నారు.



# స్థానిక హమాలీలకు పని భద్రత కరువు

- **మైగ్రేషన్ ఎన్ఓసి లేకుండా వచ్చిన వారిని రిటర్న్ చేయాలి**
- **కడారి సునీల్, ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి**

**పెద్దపల్లి, అక్టోబర్ 23 (డీడీ9 వార్త):**

జిల్లాలోని రైస్ మిల్స్, గోదాములు, ప్రభుత్వ గిడ్డంగుల్లో లోడింగ్, అన్‌లోడింగ్ పనుల కోసం స్థానిక హమాలీలను పక్కనపెట్టి ఇతర రాష్ట్రాల నుండి కార్మికులను తక్కువ కూలీలతో నియమించడం అన్యాయం అని ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ ఆవేదన వ్యక్తం చేశారు.

బీహార్, యూపీ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, వెస్ట్ బెంగాల్ వంటి రాష్ట్రాల నుండి బ్రోకర్లు, ఏజెంట్ల ద్వారా కార్మికులను తీసుకువచ్చి మిల్లులు, గిడ్డంగుల్లో నియమించడం వలన స్థానిక కార్మికుల ఉపాధి ప్రమాదంలో పడిందని ఆయన పేర్కొన్నారు.

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి పదేళ్లు అయినా, స్థానికుల పనులు ఇతర రాష్ట్రాలవారికి అప్పగించడం విచారకరం" అని ఆయన వ్యాఖ్యానించారు.

వలస కార్మికులు తెలంగాణకు రావాలంటే తమ స్వరాష్ట్రం నుండి మైగ్రేషన్ నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఎన్ఓసి) తప్పనిసరిగా ఉండాలని, ఆ సర్టిఫికెట్ లేకుండా వచ్చిన వారిని తక్షణమే రిటర్న్ పంపించాలని లేబర్ అధికారులను ఆయన డిమాండ్ చేశారు.

"స్థానిక హమాలీల హక్కులు కాపాడటానికి ఏఐటీయూసీ పోరాటం చేస్తుంది అని సునీల్ స్పష్టం చేశారు.





## సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త సోందే బక్కయ్య పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

**దుమ్ముగూడెం అక్టోబర్ 23 డిడి9 వార్త**

స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు దుమ్ముగూడెం మండలం, బండారుగూడెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త, దివంగత సోందే బక్కయ్య గారి కుటుంబాన్ని బుధవారం పరామర్శించారు. అనారోగ్యంతో చికిత్స పొందుతూ మరణించిన సోందే బక్కయ్య గారి మృతి పట్ల ఎమ్మెల్యే తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బండారుగూడెం చేరుకున్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, బక్కయ్య గారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుమారుడు సోందే ధర్మ గారితో పాటు ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. కష్టకాలంలో మనోధైర్యంతో ఉండాలని వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీకి బక్కయ్య గారు చేసిన సేవలను నాయకులు గుర్తు చేసుకున్నారు.

# లక్ష కోట్ల పెట్టుబడులు – లైఫ్‌సైన్సెస్ రంగంలో 5 లక్షల మందికి ఉపాధి!

- 2030 నాటికి తెలంగాణను గ్లోబల్ లైఫ్‌సైన్సెస్ హబ్‌గా తీర్చిదిద్దే రోడ్‌మ్యాప్ సిద్ధం
- త్వరలోనే "కాంప్రహెన్సివ్ లైఫ్ సైన్సెస్ పాలసీ" – 'ఆస్‌బయోటెక్ 2025' సదస్సులో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు







**పెద్దపల్లి, అక్టోబర్ 23 (డీడీ9 వార్త):**

"తెలంగాణ అంటే భవిష్యత్తు... అవకాశాల ఖని" అంటూ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గురువారం మెల్‌బోర్న్‌లో జరుగుతున్న 'ఆస్‌బయోటెక్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్-2025' లో కీలకోపన్యాసం చేశారు. 2030 నాటికి లైఫ్ సైన్సెస్ రంగంలో రూ.లక్ష కోట్ల కొత్త పెట్టుబడులు తీసుకొచ్చి, 5 లక్షల మందికి ఉపాధి కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం రోడ్ మ్యాప్ సిద్ధం చేసిందని తెలిపారు.

**టార్గెట్... 250 బిలియన్ డాలర్లు!**

దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5% కంటే ఎక్కువగా ఉందని ఆయన తెలిపారు. 2024-25లో రాష్ట్ర జీఎస్‌డీపీ వృద్ధి రేటు 8.2 శాతం, జాతీయ సగటు కంటే ఎక్కువగా ఉందని అన్నారు. గత 20 నెలల్లో రాష్ట్రానికి వచ్చిన రూ.3.2 లక్షల కోట్ల పెట్టుబడుల్లో, లైఫ్ సైన్సెస్ రంగం వాటా రూ.63 వేల కోట్లు అని వివరించారు. 2030 నాటికి ఈ రంగ ఆర్థిక విలువను 80 బిలియన్ డాలర్ల నుంచి 250 బిలియన్ డాలర్లకు పెంచడమే లక్ష్యమని చెప్పారు. ఇందుకోసం త్వరలోనే కాంప్రహెన్సివ్ లైఫ్ సైన్సెస్ పాలసీ ని విడుదల చేస్తామన్నారు.

**ప్రపంచ మ్యాప్‌లో హైదరాబాద్ పేరు!**

ప్రపంచంలోని అగ్ర లైఫ్ సైన్సెస్ హబ్‌ల జాబితాలో బోస్టన్, టోక్యో, బీజింగ్, కేంబ్రిడ్జ్ సరసన హైదరాబాద్ నిలిచిందని తెలిపారు. ఈ జాబితాలో భారత్ నుంచి చోటు దక్కిన ఏకైక నగరం హైదరాబాద్ మాత్రమేనన్నారు. లైఫ్ సైన్సెస్ ఆఫీస్ లీజింగ్ 2022లో 0.6 మిలియన్ చదరపు అడుగులు ఉండగా, 2024లో అది 2.4 మిలియన్ చదరపు అడుగులకు చేరిందన్నారు.

లైఫ్ సైన్సెస్ పరిశ్రమలకు అనువైన ఎకోసిస్టం, ప్రోత్సాహక విధానాలు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, సింగిల్ విండో సిస్టమ్ తెలంగాణ బ్రాండ్‌ను విశ్వవ్యాప్తం చేస్తున్నాయని శ్రీధర్ బాబు తెలిపారు.

జీనోమ్ వ్యాలీ, మెడికల్ డివైసెస్ పార్క్, బీ-హబ్, భారత్ ఫ్యూచర్ సిటీ, స్కిల్ యూనివర్సిటీలతో కలిసి "బయోడిజిటల్ యుగం" కు కావలసిన రెడీ-టు-వర్క్ ఫోర్స్ సృష్టించడమే తెలంగాణ లక్ష్యమన్నారు.

**పెట్టుబడులకు సువర్ణావకాశాలు**

సెల్ అండ్ జీన్ థెరపీ, బయోలాజిక్స్, ఎంఆర్ఎన్ఏ వ్యాక్సిన్లు, కాంట్రాక్ట్ రీసెర్చ్, మెడ్‌టెక్, డిజిటల్ హెల్త్, గ్రీన్ బయో మాన్యుఫ్యాక్చరింగ్, అగ్రి బయోటెక్, జీనోమిక్స్ వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆస్ట్రేలియా కంపెనీలను ఆహ్వానించారు. రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు అన్ని రకాల అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విక్టోరియా రాష్ట్ర మంత్రులు రోస్ స్పెన్స్, డానీ పియర్సన్ ఎంపీ, ఆస్ బయోటెక్ ఛైర్మన్ డా. జేమ్స్ క్యాంప్‌బెల్, తెలంగాణ ఇన్వెస్ట్మెంట్ సెల్ డైరెక్టర్ మధుసూదన్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ ఫౌండేషన్ సీఈవో శక్తి నాగప్పన్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కళాకారుడు రాధాకృష్ణకు ఘన సన్మానం

- క్రమశిక్షణ, ప్రతిభ కలిగిన సీనియర్ కళాకారుడిగా ప్రశంసలు

**పెద్దపల్లి, అక్టోబర్ 23 (డీడీ9 వార్త):**

సింగరేణి అర్జీ3 ఏరియా ఓసీపీ1 కన్వేయర్ ఆపరేటర్‌గా సేవలందిస్తున్న సింగరేణి సీనియర్ కళాకారుడు కొండ్ర రాధాకృష్ణకు ఘన సన్మానం లభించింది.

గురువారం సెంటినరీ కాలనీలోని సీఈఆర్ క్లబ్‌లో వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన అర్జీ3, భూపాలపల్లి ఏరియా ప్రాంతీయ స్థాయి సాంస్కృతిక పోటీల సందర్భంగా, సింగరేణి మాజీ క్రీడా, కళాకారుడు, నిరీక్షణ క్రియేషన్స్ అధినేత చంద్రపాల్ ఆధ్వర్యంలో రెండు ఏరియాల కళాకారులు రాధాకృష్ణను ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో పోటీలకు న్యాయనిర్ణేతగా హాజరైన ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి కే. స్వామి, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స శ్రీనివాస్ మాట్లాడుతూ రాధాకృష్ణ క్రమశిక్షణ, ప్రతిభ, క్రీడా ఆత్మతో కూడిన వ్యక్తిత్వమని పేర్కొన్నారు. 1992లో సింగరేణి సంస్థలో ఉద్యోగంలో చేరినప్పటి నుండి క్యారంబోర్డు, టేబుల్ టెన్నిస్, హాకీ వంటి క్రీడల్లో అద్భుత ప్రతిభ కనబరిచి కోల్ ఇండియా స్థాయి పోటీల్లో పలు పతకాలు సాధించారని, అలాగే జానపద, లలిత గీతాలు, గజల్ గాయకుడిగా సాంస్కృతికరంగంలో విశేషంగా రాణించారని అభినందించారు. రానున్న ఏప్రిల్‌లో ఉద్యోగ విరమణతో ఒక ప్రతిభావంతుడైన కళాకారుడిని సింగరేణి కోల్పోబోతుందని విచారం వ్యక్తం చేశారు.




ఈ ప్రాంతీయస్థాయి పోటీల్లో కళాకారుల అద్భుత ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమంలో సింగరేణి స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కో ఆర్డినేటర్లు, కళాకారులు అంజి, దేవయ్య, కె.ఎల్.ఎన్. ప్రసాద్, సదానందం, తాళ్లపల్లి నారాయణ, అడిచర్ల శ్రీనివాస్, మహేందర్, రాయమల్లు, మేజిక్ రాజా తదితరులు పాల్గొని రాధాకృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు.



# సోను సింగ్ పై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలి

**మంగపేట అక్టోబర్ 23,డిడి9వార్త**



హైదరాబాదులోని మేడ్చల్ సమీపంలోని సోనీ సింగ్ అనే గోరక్షకుడు పై ఇబ్రహీం అనే ఎంఐఎం అనే గుండా కాల్పులు జరపడం జరిగింది అతనికి సహకరించిన వారిని వెంటనే శిక్షించాలని బిజెపి స్టేట్ చీఫ్ రామ్ చందర్ రావు ఆధ్వర్యంలో ధర్నాకు దిగిన కార్యకర్తలను అరెస్టు చేసి గోషామహల్ కు తీసుకెళ్లడం జరిగింది బిజెపి నాయకులపై ప్రభుత్వం చేసిన అరెస్టులను వెంటనే ఎత్తివేయాలని అలాగే ఎంఐఎం గుండాలను కటినంగా శిక్షించాలని మంగపేట మండల మాజీ అధ్యక్షుడు పల్నాటి సతీష్ డిమాండ్ చేశారు.



# జీఎం శ్రీనివాసులు రామగుండం–3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల్లో పర్యటన

- వర్క్ షాప్స్ అండ్ ఎనర్జీ మేనేజ్‌మెంట్ విభాగం కార్యాచరణపై సమీక్ష

**పెద్దపల్లి, అక్టోబర్ 23 (డీడీ9 వార్త):**

సింగరేణి సంస్థ కార్పొరేట్ వర్క్ షాప్స్ అండ్ ఎనర్జీ మేనేజ్‌మెంట్ విభాగం జనరల్ మేనేజర్ కె. శ్రీనివాసులు రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల్లో మంగళవారం పర్యటించారు. జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన తరువాత ఏరియాలో ఇది ఆయన తొలి పర్యటన. ఈ సందర్భంగా అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, రామగుండం-3 ఏరియా ఇన్‌చార్జ్ జీఎం సి.హెచ్. వెంకటరమణ శాలువా కప్పి, మొక్కను అందజేసి స్వాగతం పలికారు. తరువాత జీఎం శ్రీనివాసులు స్థానిక 132 కేవీ సబ్‌స్టేషన్‌ను సందర్శించి, సదుపాయాలను పరిశీలించారు. వర్క్ షాప్స్ మరియు ఎనర్జీ వినియోగ సామర్థ్యంపై విభాగాధికారులతో చర్చించి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్లు వై.వి. శేఖర్ బాబు, కె. యాదయ్య, ఎస్వో టుజీఎంలు ఎం. రామ్మోహన్, బండి సత్యనారాయణ, పర్యావరణ అధికారి రాజారెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# పత్రికల స్వేచ్ఛను హరించటం సరైనది కాదు

**మహబూబాబాద్,అక్టోబర్23,(డిడి9 వార్త):**

ప్రజాస్వామ్యంలో పత్రిక స్వేచ్ఛను హరించటం సరైనది కాదని టీయూడబ్ల్యూజే 143 మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య పేర్కొన్నారు .నమస్తే తెలంగాణ వరంగల్ యూనిట్ ఆఫీస్ పైన కొంతమంది వ్యక్తులు కావాలని ఉద్దేశపూరితంగా దాడి చేయుటకు ప్రయత్నించారు .ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ గురువారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో టి యు డబల్ యు జి 143 ,ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా గుట్టయ్య మాట్లాడుతూ సమాజంలో ఉన్నది ఉన్నట్లుగా ప్రజలకు తెలియజేసే విధంగా పత్రికలు ప్రధాన పాత్ర వహించటం జరుగుతుందని పేర్కొన్నారు .వరంగల్ కు చెందిన కొంతమంది కాంగ్రెస్ కార్యకర్తలు దానిని జీర్ణించుకోలేక నమస్తేతెలంగాణ యూనిటీ కార్యాలయం పై దాడికి యత్నం చేశారని దీనిని ప్రజాస్వామిక వాదులు మేధావులు తీవ్రంగా ఖండించాలని పేర్కొన్నారు.అధికారం చేపట్టిన తర్వాతకాంగ్రెస్‌పార్టీ అనేకచోట్లజర్నలిస్టుల పైన దాడులను కొనసాగిస్తున్నదని దీనిని వెంటనే విరమించుకోవాలని పేర్కొన్నారు .ఈ దాడి చేయటానికి ప్రయత్నం చేసిన వ్యక్తుల పైన వెంటనే పోలీసులు కేసులు నమోదు చేయాలని డిమాండ్‌చేశారు.జర్నలిస్టులుఐక్యంగా ఉండి ఇలాంటి దాడులను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో జిల్లా జర్నలిస్టులు రాజు, రాచూరి లక్ష్మణ్ ,హనుమాన్ల రామకృష్ణారెడ్డి కరుణాకర్ వెంకన్న సత్యం దేవేందర్ శ్రీనివాస్ కుమారు ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు



# 50వసారి రక్తదానం చేసిన పోతరవేని క్రాంతి కుమార్‌కు ఘన సత్కారం

- **పెద్దపల్లి డీసీపీ, గోదావరిఖని ఏసీపీ చేతులమీదగా సన్మానం**

**పెద్దపల్లి, అక్టోబర్ 23 (డీడీ9 వార్త):**
మంథని పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ మంథని సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 50వ సారి రక్తదానం చేసిన పోతరవేని క్రాంతి కుమార్‌కు ఘన సత్కారం లభించింది.

ఈ సందర్భంగా పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, మంథని సీఐ రాజు, ఎస్ఐ రమేష్, ఎస్ఐ సాగర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపల్లి చైర్మన్ రాజగోపాల్, లయన్స్ క్లబ్ ఆఫ్ మంథని అధ్యక్షులు మేడగొని వెంకటేష్ తదితరులు ఆయనను శాలువాతో సత్కరించి అభినందించారు. క్రాంతి కుమార్ ఇప్పటివరకు 49 సార్లు రక్తదానం, 12 సార్లు ప్లేట్‌లెట్ దానం చేసినట్లు అధికారులు తెలిపారు. ఆయన సేవా మనోభావాన్ని గుర్తించి గతంలో తెలంగాణ గవర్నర్ చేత సత్కారం జరిగిన విషయం గమనార్హం.



# మార్కెట్ కమిటీ చైర్మన్‌ను పరామర్శించిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు

- **తల్లి రాధమ్మ మృతి పట్ల సంతాపం వ్యక్తం**

**పెద్దపల్లి, అక్టోబర్ 23 (డీడీ9 వార్త):**
శ్రీరాంపూర్ మండలం మిర్జంపేట గ్రామానికి చెందిన శ్రీరాంపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి తల్లి రాధమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు.

ఈ నేపథ్యంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు గురువారం మిర్జంపేటకు వెళ్లి రాధమ్మ చిత్రపటానికి పూలమాల అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, శ్రీరాంపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గజనవేను సదయ్య, లంక సదయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సోన్నాయి టేంకం శివరామకృష్ణ, డైరెక్టర్లు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణాలను కాపాడే పవిత్ర కర్తవ్యం

- **మంథని పోలీస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం**
- **సమాజాభివృద్ధికి, నేర నియంత్రణకు యువత పోలీస్‌తో భాగస్వామ్యం కావాలి — డీసీపీ కరుణాకర్, ఏసీపీ మడత రమేష్**

**పెద్దపల్లి, అక్టోబర్ 23 (డీడీ9 వార్త):**
అమరవీరుల వారోత్సవాల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, మంథని ఇన్‌స్పెక్టర్ పి. రాజు ఆధ్వర్యంలో మంథని పోలీస్ స్టేషన్ ఆవరణలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.



కార్యక్రమానికి పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, గోదావరిఖని ఎసిపి మడత రమేష్ ముఖ్య అతిథులుగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు.


డీసీపీ కరుణాకర్, ఏసీపీ మడత రమేష్ మాట్లాడుతూ..

“రక్తదానం ప్రాణాలను కాపాడే పవిత్ర కర్తవ్యం. పోలీస్ వారోత్సవాల సందర్భంలో ప్రజల భద్రత, సేవా భావం, ఫ్రెండ్లీ పోలీసింగ్‌కి ప్రతీకగా ఇలాంటి సామాజిక కార్యక్రమాలు ప్రజలతో అనుబంధాన్ని బలపరుస్తాయి,” అన్నారు. యువత సమాజాభివృద్ధి, నేర నియంత్రణలో పోలీస్ వ్యవస్థకు భాగస్వాములుగా మారాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు పోలీస్ సిబ్బంది, స్థానికులు రక్తదానంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో రామగిరి ఎస్ఐ పి. దివ్య, ఏఎస్ఐ వినోద్, రామగిరి పోలీస్ సిబ్బంది, పన్నూర్ చిందం మహేష్, పన్నూర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొని రక్తదానం చేశారు.

# సింగరేణి కార్మికుల ఆరోగ్యం పై యాజమాన్యం ప్రత్యేక దృష్టి పెట్టాలి

- **ఏఐటీయూసీ**
- **ఆసుపత్రుల్లో సేవల లోపాలను సరిచేసి, స్పెషలిస్ట్ డాక్టర్లను అందుబాటులో ఉంచాలి**
- **గోదావరిఖని, మణుగూరు లో జరిగిన నిర్లక్ష్యపు ఘటనలకు చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలి**

**పెద్దపల్లి, అక్టోబర్ 23 (డీడీ9 వార్త):**
సింగరేణి లో కార్మికులు మరియు వారి కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటేనే బొగ్గు ఉత్పత్తి సాధ్యమని, వైద్య సేవల లోపాలు సంస్థ జీవనోపాధి కోసం హానికరమని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ తెలిపారు. గురువారం ఆయన కొత్తగూడెం సింగరేణి ప్రధాన



ఆసుపత్రిలో సిఎం.ఓ డాక్టర్ కిరణ్ రాజ్ తో సమావేశమై, సింగరేణి ఏరియా ఆసుపత్రుల పరిస్థితులు, రోగులకు సరైన వైద్య సేవలు అందక ఎదురయ్యే సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా కొరిమి రాజ్ కుమార్ కొన్ని డిమాండ్లను సీఎంఓ ముద్దు పెట్టడం జరిగింది. అందులో...

● ఆసుపత్రుల్లో అన్ని రకాల మందులు, వైద్య పరీక్షలు, వైద్య పరికరాలు అందుబాటులో ఉంచాలి.

● స్పెషలిస్ట్ డాక్టర్లు — గైనకాలజిస్ట్, పీడియాట్రిషియన్, రేడియాలజిస్టులు, టెక్నీషియన్స్ అందుబాటులో ఉంచడం.

● బి.పి మిషన్, ఈ.సి.జి, టూడి ఏకో, స్కానింగ్, సి.టి, ఎం.ఆర్.ఐ వంటి పరికరాలు పనిచేయగల స్థాయిలో ఉంచడం.

● గోదావరిఖని, మణుగూరు లో ఇటీవల జరిగిన సంఘటనలకు సంబంధిత డాక్టర్లపై చర్యలు తీసుకోవడం.

● మాకు కొన్ని నెలలుగా నిర్వహించని మెడికల్ బోర్డు వెంటనే ఏర్పాటు చేయడం, *రోగులు తీవ్ర అనారోగ్యానికి గురవకుండా యాజమాన్యం చర్యలు తీసుకోవడం.

● డాక్టర్లు నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం.

● అవసరమైతే కార్పొరేట్ హాస్పిటల్స్ ద్వారా మైగ్రేట్ కేర్ అందించడం.

ఉత్పత్తి దాహంతో కార్మికుల ఆరోగ్యాన్ని దెబ్బతీయొద్దు. వారు ఆరోగ్యంగా ఉంటేనే బొగ్గు ఉత్పత్తి సాధ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# సింగరేణి బాస్ బలరామ్ – విశ్రాంతి లేని సాహో, అభివృద్ధి రథసారథి!



- **కర్తవ్య నిర్వహణకు ప్రమాదం బ్రేకులు వేసినా...**
- **ప్రమాదం చేసిన గాయాలు నొప్పిపుట్టిస్తున్నా...**
- **విశ్రాంతికే రెస్ట్ ఇచ్చి... శ్రమయేవ పూజ్యతే" నినాదానికి నిలువెత్తు నిదర్శనం**

**పెద్దపల్లి, అక్టోబర్ 23(డీడీ9 వార్త):**
సింగరేణి సీఎండీ బలరాం నాయక్ తన అసాధారణ నాయకత్వం, నిరంతర శ్రద్ధ, విశ్రాంతి లేకుండా చేసే కృషి ద్వారా సింగరేణి సంస్థ అభివృద్ధి రథాన్ని ముందుకు నడిపిస్తున్నారు.

**కర్తవ్య నిర్వహణకు ప్రమాదం బ్రేకులు వేసినా... ప్రమాదం చేసిన గాయాలు నొప్పిపుట్టిస్తున్నా... విశ్రాంతికే రెస్ట్ ఇచ్చి...**

కర్తవ్యం నిర్వహణలో ఎదురయ్యే ప్రమాదాలను ధైర్యంతో ఎదుర్కొని, గాయాలను తట్టుకుని, ప్రతి సవాళ్లను మెరుపుగా అధిగమిస్తూ ఆయన సింగరేణి సంస్థలో ఉత్సాహాన్ని నింపుతున్నారు.

సిఎండి బలరాం నాయక్ నాయకత్వంలో గత కొన్ని సంవత్సరాలలో సింగరేణిలో అనేక ప్రాజెక్టులు విజయవంతంగా అమలు అయ్యాయి. ఇందులో సురక్షిత పని పరిస్థితులు, మెరుగైన హెల్త్ సౌకర్యాలు, కృషి ప్రతిభకు గుర్తింపు వంటి కార్యక్రమాలు ముఖ్యంగా ఉన్నాయి. ఆయన ఎప్పుడూ ప్రతి ఉద్యోగి, ప్రతి కార్మికుడు మరియు వారి కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటేనే బొగ్గు ఉత్పత్తి సాధ్యమని పునరావృతంగా చెబుతున్నారు.

సింగరేణి ఉద్యోగులకు ఆయన నాయకత్వం ఉత్సాహం, ధైర్యం, నిత్య ప్రేరణగా నిలుస్తుంది. ప్రతి సవాళ్లను ఎదుర్కొని, విశ్రాంతి లేకుండా సంస్థ అభివృద్ధికి మార్గదర్శకుడిగా నిలిచే "శ్రమయేవ పూజ్యతే" నినాదానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్న....

బలరాం నాయక్ ప్రతి ఉద్యోగికి ఉదాహరణగా మారారు.

**జయహో బలరామ నాయక!**

# మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి సిపిఐ(ఎం) వినతి పత్రం

- **ఇసుక లారీలను నివారించి జాతీయ రహదారిని పునర్మించాలి: సీపీఐ(ఎం) డిమాండ్**
- **ఏజెన్సీలో జనజీవనం స్తంభించిపోతున్నా స్పందించరా?: మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆగ్రహం**
- **జాతీయ రహదారిని పునర్మించకుంటే ప్రజా తిరుగుబాటు తప్పదు: సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**
- **పరిస్థితి ఇంత దారుణంగా ఉన్న విషయం మా దృష్టికి రాలేదు: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హామీ**



**భద్రాచలం, అక్టోబర్ 23 (డిడి9 వార్త):**

గత సంవత్సర కాలంగా ఇసుక రవాణా కారణంగా ధ్వంసమైన భద్రాచలంవెంకటాపురం మధ్య జాతీయ రహదారిని తక్షణమే పునర్మించాలని, రహదారిని ధ్వంసం చేస్తున్న ఇసుక లారీలను నియంత్రించాలని కోరుతూ సీపీఐ(ఎం) బృందం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి గురువారం వినతిపత్రాన్ని అందజేసింది. ఏజెన్సీ ప్రాంతంలో రాకపోకలు నిలిచిపోయి జనజీవనం స్తంభించిపోతున్నా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. దక్షిణ అయోధ్యగా వెలుగొందుతున్న భద్రాచలం నుండి యాత్రికులు పర్ణశాలకు కూడా వెళ్లలేని విధంగా రోడ్లు తయారయ్యాయని జూలకంటి రంగారెడ్డి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని, ప్రజలు స్వచ్ఛందంగా పోరాటాల్లోకి వచ్చినా ప్రభుత్వ పెద్దలు స్పందించకపోవడం బాధాకరమన్నారు.

**ప్రభుత్వం స్పందించకపోతే ప్రజా తిరుగుబాటు తప్పదు:**

ఇసుకసురుల అత్యాశకు ఏజెన్సీ రోడ్లన్నీ పూర్తిగా ధ్వంసమయ్యాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. గత ఆరు నెలలుగా తాము, ఇతర పక్షాలు పోరాటాలు చేస్తున్నా స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించడం లేదని విమర్శించారు. కన్నాయిగూడెం, ఎటపాక వద్ద రోడ్డు పూర్తిగా ధ్వంసమైందని, తూరుబాక, చర్ల మండలంలోనూ రాకపోకలు కొనసాగించే పరిస్థితి లేదని వివరించారు. రోడ్ల నిర్మాణం చేపట్టకపోతే ప్రజా తిరుగుబాటు తప్పదని ఆయన హెచ్చరించారు. రోడ్ల నిర్మాణం కోసం సీపీఐ(ఎం) చేపట్టిన పాదయాత్రకు వేలాదిమంది ప్రజలు తరలిరావడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతుందన్నారు. ఇటీవల పత్రికల్లో వచ్చిన కథనాలను కూడా మంత్రికి చూపించి పరిస్థితిని వివరించారు.

**అత్యవసర సర్వీసులు సైతం నడిచే పరిస్థితి లేదు:**

వెంకటాపురం, చర్ల, దుమ్ముగూడెం మండలాల నుండి భద్రాచలంకు వైద్యం కోసం వెళ్లేందుకు అంబులెన్సులు సైతం నడిచే పరిస్థితి లేకుండా రోడ్లు ధ్వంసమయ్యాయని ములుగు జిల్లా సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు సూడి కృష్ణారెడ్డి మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ప్రజాప్రతినిధుల అత్యాశే దీనికి ప్రధాన కారణమని ఆరోపించారు. భద్రాచలం నుండి చర్ల, వెంకటాపురం రూట్లలో ఆర్టీసీ బస్సులు భారీగా తగ్గిపోయాయని, ప్రైవేట్ వాహనాలు కూడా తిరిగేందుకు సాహసించడం లేదని పేర్కొన్నారు.

**వీలైనంత త్వరగా పునఃనిర్మిస్తాం: మంత్రి కోమటిరెడ్డి హామీ**

పరిస్థితి ఇంత దారుణంగా తయారైన విషయం గానీ, ప్రజల నుండి ఈ స్థాయిలో తిరుగుబాటు వస్తుందన్న విషయం గానీ తన దృష్టికి రాలేదని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. జనజీవనం స్తంభించే స్థాయిలో రోడ్లు దెబ్బతింటే కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తూ కూర్చోదన్నారు. వీలైనంత త్వరగా బడ్జెట్లో పెట్టి జాతీయ రహదారిని పునర్ నిర్మిస్తామని సీపీఐ(ఎం) బృందానికి స్పష్టమైన హామీ ఇచ్చారు. రోడ్లను ధ్వంసం చేస్తున్న ఇసుక లారీల నియంత్రణకు కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం అభినందనీయమని సీపీఐ(ఎం) బృందాన్ని ప్రశంసించారు. వినతి పత్రంపై సానుకూలంగా స్పందించిన మంత్రికి సీపీఐ(ఎం) బృందం ధన్యవాదాలు తెలియజేసింది.

# గోపాల్ నగర్ కబ్జాలపై గాదె శివ చౌదరి ఫైర్

**కూకట్‌పల్లి, అక్టోబర్ 23,(డిడి9 వార్త):**

గోపాల్ నగర్ కాలనీలో పార్కు స్థలాలపై జరిగిన కబ్జాలను విడిపించాలని కాంగ్రెస్ యువ నాయకుడు గాదె శివ చౌదరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్‌లను ప్రశ్నించారు ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను మరిచి ప్రజా సమస్యలను పట్టించుకోక పో వడం బాధాకరమన్నారు. "కాలనీలో గుడి, బడి, ఆటస్థలం, పార్కు లేని పరిస్థితి ఎమ్మెల్యేకు తెలియదా?" అని ప్రశ్నించిన ఆయన, కబ్జా స్థలాలను విడిపించి ప్రజలకు అందించాలని డిమాండ్ చేశారు. కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జ్ బండి రమేష్ దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్తామని, కాంగ్రెస్ ఎల్లప్పుడూ ప్రజల పక్షానే ఉంటుందని శివ చౌదరి తెలిపారు.



# మేడారం జాతర అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

- **మాస్టర్ ప్లాన్ ప్రకారం అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి...**

**తాడ్వాయి (అక్టోబర్ 23 డిడి9 వార్త) :-**

మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ అభివృద్ధి పనులలో వేగం పెంచి, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. గురువారం ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఆర్ అండ్ బి ఈ ఎన్ సి మోహన్ నాయక్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మేడారం దేవాలయం అభివృద్ధి పనులను మాస్టర్ ప్లాన్ ప్రకారం గేట్ పిల్లర్ల ఏర్పాటు చేయాలని, నాణ్యత లోపించకుండా స్టీల్, సిమెంట్ తో పుట్టింగ్ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలను చేశారు. ప్రతి రోజు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి , ఆర్డీఓ వెంకటేష్ , స్థానిక తహశీల్దార్ సురేష్ బాబు , ఆర్ ఆండ్ బి ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్, ఎండోమెంట్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ఉచిత కంటి శస్త్ర చికిత్సల కొరకు సర్వే

**అక్టోబర్ 23 డి డి 9 వార్త వెంకటా-పురం (నూగురు).**

ములుగు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదిర పరిధిలో గల వెంకటాపురం సబ్ సెంటర్ శివాపురం పరిధిలో మరియు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ మరికల సెంటర్లలో.. కంటి పరీక్షల కొరకు సర్వే నిర్వహించడం జరిగింది.

ఏటూరు నాగారంలో ఉచిత కంటి పొర చికిత్స శిబిరం నిర్వహిస్తున్నందువలన గ్రామాలలో వైద్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలతో సర్వే నిర్వహించి సమస్య ఉన్న వారిని గుర్తించడం జరిగింది. సమస్య ఉన్న వారికి ది.26.10.25 నుండి 30వ తేదీ గురువారం వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉచిత కంటి పొర, కంటి శుక్లాలు ఆపరేషన్ చేయబడును అని.. ఆపరేషన్ చేయించుకోవడానికి శిబిరానికి వెళ్లేవారు తమ ఆధార్ కార్డు జిరాక్స్, ఫోన్ నెంబర్ తీసుకెళ్లగలరని గ్రామస్తులతో పేర్కొన్నారు.. అదే విధంగా అన్ని సబ్ సెంటర్లో ఫోర్త్ రౌండ్ స్క్రీనింగ్ చేస్తున్నామని, బిపి, మధుమేహం ఉన్న వారిని గుర్తించి రిజిస్ట్రేషన్ చేసి వారికి అవసరమైన మందులను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో M.L.H.P అజ్మీరజ్యోతి,P.H.N యాకమ్మ, H.E.O కోటిరెడ్డి, ఏ.ఎన్.ఎం భారతి పాల్గొన్నారు..



# జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్‌కు గాయత్రి విద్యార్థులు

**పెద్దపల్లి,అక్టోబర్ 23:(డీడీ9 వార్త):**

పెద్దపల్లి గాయత్రీ విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ క్రీడలకు ఎంపికై జిల్లాకు మరియు పాఠశాలకు కీర్తిని తెచ్చారు.ఈ నెల అక్టోబరు 18,19న కోరుట్లలో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ క్రీడల్లో గాయత్రీ విద్యానికేతన్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు ఎ.లాస్యప్రియ ఎ.మహిమ,కే.తనీష్ పెద్దపల్లి జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించారు.వీరు రాష్ట్రస్థాయిలో అద్భుతమైన ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించారు.ఎంపికైన ఈ విద్యార్థులు నవంబర్‌లో బీమహారాష్ట్రలో జరగనున్న జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలలో పాల్గొననున్నారు.ఈ సందర్భంగా విద్యార్థుల అద్భుత ప్రతిభను ,నైపుణ్యతను గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారుఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అల్లంకి రజనీ దేవి,ప్రిన్సిపాల్ విజయ్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎ.అజయ్ కుమార్,బి.మంజుల పాల్గొన్నారు.వీరంతా సంతోషాన్ని వ్యక్తం చేస్తూ జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.





## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధులకు కంటి ఆపరేషన్ కొరకు ఆర్థిక సాయం

**అక్టోబర్ 23 డిడి 9 వార్త వెంకటాపురం ( నూగురు).**

నిరుపేద కుటుంబ సభ్యులు మెరుగైన ఉచిత కంటి ఆపరేషన్ వెళుతున్న 5 మంది వృద్ధులకు దారి ఖర్చుల నిమత్తం 5000 వేల రూపాయలు. అందజేసి మానవత్వం చాటుకున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మంచెర్ల నాగేశ్వరరావు వెంకటాపురం మండల జాతీయ బిసి సంక్షేమ సంగం కార్యదర్శి బట్ట నాగేందర్ .

వీరభద్రవరం గ్రామం వెంకటాపురం మండలం ములుగు జిల్లా నుండి గత కొంత కాలంగా కంటి చూపు మందగించిన సమస్యలతో బాధపడుతున్న కుటుంబాలకు దారి ఖర్చుల నిమిత్తం సహాయం చేయాలని విషయం తెలుసుకొన్నా గ్రామంలోనీ జాతీయ బిసి సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపా అధ్యక్షులు మంచర్ల నాగేశ్వరరావు,బట్ట నాగేందర్ తమ వంతు సాయం కింద *మారేడిపూడి బ్రహ్మం.ధర్మరాజుల సమ్మయ్య.అట్టం జగన్నాధం.మునిగేల నర్సింహా.రేగళ్ల కళావతి*గార్లకు 5000 రూపాయలు అందజేశారు. గ్రామంలో ఎవరైనా ఆపదలో ఉన్నాం అనగానే తెలుసుకొని వారికి ఆర్థిక సాయం అందజేస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులను.. గ్రామస్తులు మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..




## విద్యార్థులు సామాజిక స్పృహతో శాస్త్రీయ విద్య కోసం ఉద్యమించాలి

- **నున్న అప్పారావు**

**ఖమ్మం,అక్టోబర్23,(డిడి9 వార్త):**

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) ఖమ్మం జిల్లా 22వ మహాసభను జెడ్‌పి మీటింగ్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నున్న అప్పారావు మాట్లాడుతూ — విద్యను వ్యాపార సరుకుగా మార్చిన పాలకుల ధోరణిని విద్యార్థులు ప్రశ్నించాలి, సామాజిక స్పృహతో శాస్త్రీయ విద్యా విధానం కోసం ఉద్యమించాలి అని పిలుపునిచ్చారు. సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి తాత సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలో ఉన్న అసమానతలు, దోపిడి వ్యతిరేక పోరాటాలకు మద్దతు తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. సాంబ, రాష్ట్ర నాయకులు జె. గణేష్, అర్. సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## యూత్ కాంగ్రెస్ పల్గుల నూతన గ్రామకమిటీ ఎన్నిక

- **పార్టీ కి కష్టపడి పని చేయాలి**
- **మహాదేవపూర్ మండల యూత్ అధ్యక్షులు నగేష్ యాదవ్**

**కాటారం అక్టోబర్ 23( డి డి 9 వార్త)**



పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికీ గుర్తింపు ఉంటుందని మహాదేపూర్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు నగేష్ యాదవ్ అన్నారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేపూర్ మండలం పలుగులలో గ్రామ కమిటీని తెలంగాణ రాష్ట్ర ఐటీ, వాణిజ్యం & ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాలమేరకు నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.

**అధ్యక్షులు మంద వినోద్,**
**ఉపాధ్యక్షులు నిట్టూరి శేఖర్,**
ప్రధాన కార్యదర్శి మానేం చిన్న సాగర్,
కార్యదర్శి పూతల చంద్ర శేఖర్,
కోశాధికారి పానేం రాజ్ కుమార్,
అధికార ప్రతినిధి లేతకారి శంకర్,
ప్రచార కమిటీ కన్వీనర్ నిట్టూరి సంతోష్ ఏక గ్రివం గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేయడానికి ఉత్సహంగా పని చెయ్యాలని, రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో సైనికుడిలా పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చెయ్యాలని అన్నారు.అనంతరం నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసియస్ డైరెక్టర్ వడ్లకొండ సమ్మయ్య, గ్రామశాఖ అధ్యక్షులు మానేం మహేష్,మాజీ సర్పంచులు ఒడ్డి చంద్రయ్య, మచ్చ రాజయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు కొండగొర్ల సంతోష్, నాయకులు శంకర్, మంచినీళ్ల రాకేష్‌మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో అద్భుతం


- **5 కేజీల "బాల భీముడి" కి జన్మనిచ్చిన తల్లి.**
- **షుగర్ లెవెల్స్ ఎక్కువగా ఉన్నా విజయవంతమైన సిజేరియన్ - తల్లి, బిడ్డ క్షేమం - సూపర్డెంట్ ముదిగొండ రామకృష్ణ**

**భద్రాచలం, అక్టోబర్ 23 డిడి9 వార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో ఈరోజు మధ్యాహ్నం అరుదైన,సంతోషకరమైన ఘటన చోటుచేసుకుంది. మణుగూరు పట్టణానికి చెందిన జోగనూరు బాబు భార్య జోగనూరు రాణి (గర్భిణీ) పురిటి నొప్పులతో మణుగూరు ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు చేరుకున్నారు. అక్కడ వైద్యులు ఆమెను పరీక్షించి, రక్త పరీక్షలు నిర్వహించగా, రాణికి షుగర్ లెవెల్స్ చాలా ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. దీంతో, మెరుగైన వైద్యం కోసం తక్షణమే ఆమెను 108 అంబులెన్స్ ద్వారా భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించారు. భద్రాచలం ఆసుపత్రికి చేరుకున్న రాణిని గైనకాలజిస్ట్ డాక్టర్ సాత్విక పరిశీలించి, పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని అత్యవసరంగా సిజేరియన్ ఆపరేషన్ చేయాలని కుటుంబ సభ్యులకు తెలిపారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ ముదిగొండ రామకృష్ణ, మత్తు వైద్యులు డాక్టర్ తాటి మల్లేష్ ఆధ్వర్యంలో వైద్య బృందం వెంటనే సిజేరియన్ ఆపరేషన్ ప్రారంభించింది. ఈ ఆపరేషన్‌లో రాణి పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. అయితే, జన్మించిన ఆ మగ బిడ్డ ఏకంగా 5 కేజీల బరువు ఉండటంతో ఆసుపత్రి వైద్య బృందం, కుటుంబ సభ్యులు ఒక్కసారిగా ఆశ్చర్యం, పట్టలేని సంతోషానికి లోనయ్యారు.

ఈ 'బాల భీముడు' లాంటి బిడ్డను చూసి అందరూ ముగ్ధులయ్యారు.





అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ ముదిగొండ రామకృష్ణ మాట్లాడుతూ... తల్లి, బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారని తెలిపారు. గర్భిణీ రాణికి షుగర్ లెవెల్స్ అధికంగా ఉన్నప్పటికీ, తమ వైద్య బృందం ఎంతో సాహసోపేతంగా ఎమర్జెన్సీ సిజేరియన్ చేసి తల్లి బిడ్డలను సురక్షితంగా కాపాడిందని తెలిపారు. విజయవంతంగా ఆపరేషన్ చేసిన వైద్య బృందాన్ని ఆయన అభినందించారు.

ఈ అరుదైన ప్రసవం ద్వారా ప్రభుత్వ వైద్యశాలలో అందుతున్న అత్యుత్తమ సేవలను ఆయన మరోసారి గుర్తు చేస్తూ, ప్రజలందరూ ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ అసాధారణ ఆపరేషన్ గురించి తెలుసుకున్న జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీఓ మరియు ఇతర ఉన్నత అధికారులు భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ తో పాటు వైద్య బృందాన్ని ప్రత్యేకంగా ప్రశంసించి, అభినందనలు తెలిపారు. కుటుంబ సభ్యులు కూడా వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## అశ్వాపురంలో CSB బ్యాంక్ నూతన బ్రాంచ్ ప్రారంభం

- **ప్రజలకు మెరుగైన సేవలు అందుబాటులోకి**
- **అశ్వాపురంలో.. సిఎస్బి బ్యాంకు సేవలు ప్రారంభం.**

**అశ్వాపురం, అక్టోబర్ 23 (డిడి9 వార్త )**

దేశంలోనే 100 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన బ్యాంక్‌గా గుర్తింపు పొందిన సిఎస్బి (క్యాథలిక్ సిరియన్ బ్యాంక్) నూతన బ్రాంచ్‌ను అశ్వాపురంలో ప్రారంభించడం జరిగింది. 1920లో స్థాపించబడి, సుమారు 900 పైగా బ్రాంచ్‌లతో అన్ని రకాల ఆర్థిక సేవలను అందిస్తూ CSB బ్యాంక్ గుర్తింపు పొందిందని, ప్రస్తుతం అశ్వాపురం మండలంలో సేవలు ప్రారంభించడంపై వరంగల్ క్లస్టర్ హెడ్ ఆనంద్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు.

ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన బ్యాంక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హెచ్‌డబ్ల్యూపీఎం (HWPM) జనరల్ మేనేజర్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా సేవలను ప్రారంభించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ, అశ్వాపురంలో బ్యాంక్‌ను నెలకొల్పడం శుభపరిణామమని, ప్రజలకు అందుబాటులో ఉండి, అన్ని రకాల సేవలను వారు అందుకునే విధంగా ఉద్యోగులు అంకిత భావంతో పనిచేయాలని సూచించారు.

ఈ కార్యక్రమానికి అతిథిలుగా హాజరైన ఎస్కేటీ గ్రూప్స్ డైరెక్టర్ పిచ్చేశ్వరరావు, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు కృష్ణార్జున రావు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, CSB బ్యాంక్ ఇతర బ్యాంకుల మాదిరిగానే తమ విశిష్ట సేవలను అందిస్తుందని, ఈ సేవలను మండల ప్రజలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అశ్వాపురం CSB మేనేజర్ ఏడుకొండలు, బ్యాంక్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, ఖాతాదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతన బ్రాంచ్ ఏర్పాటుతో అశ్వాపురం ప్రజలకు మరింత మెరుగైన ఆర్థిక సేవలు అందుబాటులోకి వచ్చినట్లయింది.

# తగ్గించిన వేతనాలు తిరిగి చెల్లిస్తాం

- మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్ హామీ
- గిరిజన సంక్షేమ శాఖ డైలీ వేజ్, పీఎంహెచ్ కార్మికుల 41 రోజుల సమ్మె తాత్కాలిక విరమణ.
- హామీలు అమలుపరచకపోతే మళ్లీ ఆందోళనలు ఉధృతం చేస్తాం - జేఏసీ నాయకులు

**భద్రాచలం అక్టోబర్ 23 ( డిడి9 వార్త)**



గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్లలో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్లు, పీఎంహెచ్ వర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, తగ్గించిన వేతనాలను త్వరలోనే తిరిగి చెల్లిస్తామని గిరిజన, సాంఘిక, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అట్లూరి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. విద్యార్థుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని సమ్మెను విరమించాలని మంత్రి చేసిన విజ్ఞప్తి మేరకు, 41 రోజులుగా జరుగుతున్న సమ్మెను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు కార్మికులు , కార్మిక సంఘాల జేఏసీ నాయకులు ప్రకటించారు.

గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న డైలీ వేజ్, కంటింజెన్సీ, పీఎంహెచ్ వర్కర్లు తమ డిమాండ్ల సాధన కోసం 2025 సెప్టెంబర్ 12 నుండి నిరవధికంగా సమ్మె చేస్తున్నారు. డైలీ వేజ్ వర్కర్లకు వేతనాలు తగ్గించిన జీవో 64, 527ల అమలు నిలిపివేయాలని, వారికి టైం స్కేల్ ఇవ్వాలని, పీఎంహెచ్ వర్కర్లకు జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని తదితర డిమాండ్లను వారు ప్రధానంగా లేవనెత్తారు.

**మంత్రి హామీలు, చర్చల సఫలం**

సీపీఎం మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి జోక్యంతో నిన్న, ఈరోజు రాష్ట్ర సచివాలయంలోని మంత్రి శ్రీ అట్లూరి లక్ష్మణ్ కుమార్ కార్యాలయంలో వివిధ జిల్లాల నుండి వచ్చిన డైలీ వేజ్, పీఎంహెచ్ వర్కర్ల ప్రతినిధులతో చర్చలు జరిగాయి. వేతనాల తగ్గింపు సమస్య, టైం స్కేల్ అమలు, జీవో 60 ప్రకారం పీఎంహెచ్ వర్కర్లకు వేతనాలు, పూర్తికాలం పనిచేస్తున్నవారికి పూర్తి వేతనాలు, సెలవుల్లో వేతనాలు, చనిపోయిన వర్కర్ల కుటుంబ సభ్యులకు ఉపాధి, ప్రమాద బీమా వంటి అన్ని డిమాండ్లపై సుదీర్ఘంగా చర్చించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తగ్గించిన వేతనాలను తిరిగి చెల్లించేందుకు ఇప్పటికే ఆర్థిక శాఖ మంత్రి, అధికారులతో చర్చించినట్లు తెలిపారు. టైం స్కేల్ అమలు సమస్యపై చర్చలు జరుగుతున్నాయన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు, టైం స్కేల్ వంటి దీర్ఘకాలిక సమస్యలన్నింటినీ చర్చించి అతి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సమ్మెను విరమించి, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

**కార్మికులు తాత్కాలిక విరమణ**

మంత్రి విజ్ఞప్తికి స్పందించి జేఏసీ నాయకత్వం సమ్మెను తాత్కాలికంగా విరమించి విధులకు హాజరవుతామని ప్రకటించింది. అయితే, సమ్మెను తాత్కాలికంగానే విరమిస్తున్నామని, టైం స్కేల్, జీవో 60 ప్రకారం పీఎంహెచ్ వర్కర్లకు వేతనాలతో సహా ఇతర డిమాండ్లు పరిష్కారమయ్యేంతవరకు విధులకు హాజరవుతూనే మరో రూపంలో ఆందోళన కొనసాగిస్తామని కార్మికుల జేఏసీ నాయకత్వం స్పష్టం చేసింది.

ఈ చర్చలలో ప్రభుత్వం తరపున మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్ గారితో పాటు గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి గారు, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి గారు, రాష్ట్ర జేఏసీ నాయకులు బి. మధు, మాడె పాపారావు, కే. బ్రహ్మాచారి, లక్ష్మణ్, జలంధర్, బి. నాగేశ్వరరావు, వీరులాల్, శ్రీను, నాగలక్ష్మి, సౌందర్య, శంకర్, రమేష్, సురేందర్, భరత్, రామ్ జి మోహన్, స్వామి, ముత్తమ్మ, సరళ, మోహన్, సుబ్బారావు, రవి, రాజేందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు



## ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు చొరవతో ఆంధ్ర సరిహద్దు రోడ్డుకు మరమ్మతులు

- ఎటపాక, కన్నాయిగూడెం రోడ్డు పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే

**భద్రాచలం, అక్టోబర్ 23 (డిడి9 వార్త)**

భద్రాచలం నియోజకవర్గం పరిధిలో, ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలోని రోడ్డు మరమ్మత్తు పనులను భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు స్వయంగా పరిశీలించారు. భద్రాచలం నుంచి చర్ల వెళ్లే మార్గంలో ఆంధ్ర సరిహద్దు ప్రాంతాలైన ఎటపాక, కన్నాయిగూడెం వద్ద రోడ్డు దయనీయంగా మారడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ప్రాంతంలో రోడ్డు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ కన్నాయిగూడెం గ్రామస్తులు దీక్ష చేపడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు, దుమ్ముగూడెం పర్యటన ముగించుకుని తిరిగి వస్తుండగా వారిని కలిశారు. గ్రామస్తులు తమ సమస్యను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. "ఇది ఆంధ్ర సరిహద్దు ప్రాంతం కావడంతో తమను ఎవరూ పట్టించుకోవడం లేదని, రోడ్డు పాడైపోయి చాలా ఇబ్బంది పడుతున్నా అధికారులు స్పందించడం లేదని" వారు ఎమ్మెల్యేకు తెలియజేశారు. దీనిపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు, ఈ సమస్యపై ప్రత్యేక చొరవ తీసుకున్నారు. తక్షణమే మరమ్మత్తు పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో వెంటనే రంగంలోకి దిగిన అధికారులు మరమ్మత్తు పనులను ప్రారంభించారు. అధికారులు చేపట్టిన పనుల పురోగతిని తెలుసుకోవడానికి ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు దగ్గర ఉండి పనులను పరిశీలించారు. రోడ్డు పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే చొరవతో పనులు ప్రారంభం కావడం పట్ల సరిహద్దు ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## దుమ్ముగూడెం మండల సమస్యలపై ఎమ్మెల్యే సమీక్ష

- పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఆదేశం

**దుమ్ముగూడెం, అక్టోబర్ 23 (డిడి9 వార్త)**



దుమ్ముగూడెం మండలంలోని వివిధ సమస్యల పరిష్కారంపై సమీక్షించేందుకు స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు చొరవ తీసుకున్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మండల స్థాయి రివ్యూ మీటింగ్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

మండలంలో నెలకొన్న ప్రధాన సమస్యల గురించి ఎమ్మెల్యే ఈ సందర్భంగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి సమస్యపైనా సమగ్రంగా చర్చించి, వాటిని త్వరితగతిన పరిష్కరించడానికి అనుసరించాల్సిన విధానాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు పూర్తిస్థాయిలో చేరేలా, అలాగే ప్రాథమిక సదుపాయాల కల్పనలో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఏర్పాటు చేసిన ఈ సమీక్షా కార్యక్రమంలో మండలంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొని, తమ పరిధిలోని సమస్యలను, పురోగతిని ఆయనకు వివరించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తమ వంతు



కృషి చేస్తామని అధికారులు ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. ఈ సమీక్ష సమావేశంలో మండల వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## మావోయిస్టు భారత్ "బంద్" పిలుపుమేరకు ఏజెన్సీలో.. హై అలర్ట్

- ఏజెన్సీని జల్లెడ పడుతున్న భద్రతా బలగాలు..

**అక్టోబర్ 23 డిడి 9 వార్త వెంకటాపురం (నూగురు).**

ఆపరేషన్ కగార్ ద్వారా తమ పార్టీ నాయకులను, సభ్యులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హత్య చేయడానికి నిరసిస్తూ.. 18 నుంచి 23 వరకు నిరసన వారాన్ని పాటించిన మావోయిస్టులు నేడు భారత్ బంద్ కు పిలుపునిచ్చారు. ఈ మేరకు మావోయిస్టు పార్టీ కేంద్ర అధికార ప్రతినిధి అభయ్ ఒక లేఖ కూడా విడుదల చేశారు. ఒకవైపు బందును విజయవంతం చేయాలని మావోయిస్టులు విశ్వ ప్రయత్నాలు చేస్తుండగా.. మావోయిస్టు బందును విచ్ఛిన్నం చేయడానికి పోలీసులు గురువారం నుండే చర్యలు తీసుకుంటున్నారు. బంద్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తెలంగాణ, ఆంధ్ర, చత్తీస్గడ్ సరిహద్దుల్లో హాయ్ అలర్ట్ ప్రకటించి పెద్ద ఎత్తున భద్రతా బలగాలు పోలీసులు మోహరించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.. అనుమానాస్పద



వ్యక్తులను ప్రశ్నిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంత ప్రజా ప్రతినిధులను మైదాన ప్రాంతాలకు తరలి వెళ్లాలని పోలీసులు ఆదేశించినట్లు తెలిసింది. ఈ మేరకు ఏజెన్సీ ప్రాంతానికి ఆర్టీసీ నైట్ సర్వీసులను నిలిపివేసింది. మావోయిస్టు పార్టీ అంతమైపోతుందని పోలీస్ అధికారులు ప్రకటిస్తున్న తరుణంలో.. బందు నాడు ఏదైనా విధ్వంసం సృష్టించి మావోయిస్టులు తమ ఉనికిని కాపాడుకునే అవకాశం ఉందని, కల్వర్టులు, షెల్టవర్లు, ముఖ్యమైన ప్రాంతాల్లో బాంబు స్క్వాడ్ ద్వారా ముమ్మర తనిఖీలు నిర్వహించారు..





# ప్రజలకు మేలు జరుగుతుందంటే దేనికైనా ముందుంటా

- **ప్రజాభిప్రాయం ఏంటో తెలుసుకోవటానికే ప్రజల్లోకి**
- **'ఈ నెల 25 నుంచి 4 నెలల పాటు 'జనం బాట కార్యక్రమం**
- **అన్ని వర్గాలను కలిసి వారి సమస్యలు తెలుసుకుంటాం**
- **యాదాద్రి లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**
- **యాదాద్రి లక్ష్మీ నరసింహా స్వామిని దర్శించుకుని ఆశీస్సుల కోసమే వచ్చామని వెల్లడి**

**హైదరాబాద్,అక్టోబర్ 23,(డిడి9 వార్త):**

యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత గురువారం దర్శించుకున్నారు ఆమె వెంట జాగృతి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.స్వామివారి దర్శనం అనంతరం కవిత మీడియాతో మాట్లాడారు

"తిరుపతిలో స్వామి దర్శనం చేసిన తరువాత, ఇప్పుడు యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ నెల 25 నుంచి ప్రారంభమయ్యే 'జనం బాట' కార్యక్రమానికి ఎలాంటి అవాంతరాలు రాకుండా ఉండాలని, ప్రజల సమస్యలను అర్థం చేసుకునే శక్తి ఇవ్వాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఆమె తెలిపారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "జనం బాట కార్యక్రమం ఈ నెల 25 నుంచి తన సొంత ఊరు నిజామాబాద్ నుంచి మొదలవుతుందన్నారు. నాలుగు నెలల పాటు 33 జిల్లాల్లో ఈ కార్యక్రమం కొనసాగుతుందని ప్రతి జిల్లాలో రెండు రోజులు గడుపుతూ ప్రజల సమస్యలను తెలుసుకుంటాం అని మేధావులు, విద్యావంతులు, రైతులు, యువత, మహిళలు ప్రతి వర్గం వారిని కలుసుకుని వారి సమస్యలను అర్థం చేసుకుని పరిష్కార మార్గాలు అన్వేషిస్తాం అన్నారు ఈ కార్యక్రమం జాగృతికి ప్రజలతో నేరుగా మాట్లాడే వేదికగా మారుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు

అలాగే, కవిత యాదాద్రి పునర్నిర్మాణంపై ప్రశంసలు కురిపించారు. "తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ యాదాద్రిని అద్భుతంగా అభివృద్ధి చేశారని ఈ ప్రాశస్త్యాన్ని కాపాడేలా ఇప్పటి ప్రభుత్వం కూడా కృషి చేయాలి అని మేము వస్తున్నప్పుడు విచిత్రమైన హోర్డింగ్‌లు చూశాం. అలా కాకుండా తిరుమలలో ఉన్నట్లే స్వామివారి చిత్రపటాలు మాత్రమే ఇక్కడ ఉండేలా చూడాలి," అని వ్యాఖ్యానించారు.జాగృతి భవిష్యత్ దిశపై మాట్లాడుతూ, "తెలంగాణ జాగృతి ఎన్జీవోగా పుట్టి ఇప్పటికే 19 ఏళ్లుగా ప్రజా సేవ చేస్తోంది. రాజకీయ అంశాలు, ప్రజా సమస్యలు రెండింటినీ మేము సమానంగా ప్రస్తావిస్తుంటాం. సివిల్ సొసైటీ సంస్థ అయినప్పటికీ అవసరమైతే రాజకీయాలపై కూడా మాట్లాడతాం అని రాజకీయ పార్టీ ఏర్పాటుకు కూడా మేము వెనుకాడం అన్నారు ప్రజలు కోరుకుంటే తప్పకుండా ఆ దిశగా అడుగులు వేస్తాం," అని స్పష్టం చేశారు.

ఏపీ లో మూడు, తమిళనాడు లో రెండు ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. కేరళలో ప్రతి ప్రాంతానికి పార్టీ ఉంది. కాబట్టి పార్టీలు పెట్టడం పెద్ద విషయం కాదు. అవి ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశంతో ఉండాలి అని నాకు లాభం కోసం కాదు, ప్రజల ప్రయోజనాల కోసం పనిచేస్తా అని కవిత తెలిపారు. ప్రజలు ఏం కోరుకుంటున్నారో తెలుసుకునేందుకే 'జనం బాట' ప్రారంభం చేస్తున్నట్లు వారి మధ్యకు వెళ్లి వారి మనసు వినడమే మా లక్ష్యం అని అన్నారు





# గ్రూప్ - 1 అక్రమాలపై విచారణ జరిపించాలి

- **సుప్రీం కోర్టు కు లేఖ రాసిన కవిత ..**
- **స్థానిక అభ్యర్థులకు అన్యాయం జరిగిందని ఆవేదన**

**హైదరాబాద్,అక్టోబర్ 23,(డిడి9 వార్త)**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ కు గురువారం లేఖ రాసారు గ్రూప్ 1 పరీక్ష నియామకాల్లో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ రాష్ట్రపతి ఉత్తర్వులను ఉల్లంఘించి ఆర్టికల్ 371డి ను తుంగలో తొక్కిందని ఆవేదన వ్యక్తం చేశారు.

కవిత లేఖలో పేర్కొన్నట్లు, ఈ ఉల్లంఘనలో రాష్ట్రంలోని స్థానిక అభ్యర్థులకు తీవ్రమైన అన్యాయం జరిగిందని . "మా ఉద్యోగాలు మాకే" అన్న తెలంగాణ ఉద్యమ లక్ష్యాన్ని ప్రతిఫలిస్తున్న ఆర్టికల్ 371డి ప్రకారం, రాష్ట్రం ప్రత్యేక హక్కులు పొందినప్పటికీ, ఈ నియామకాల్లో తెలంగాణ వాసుల హక్కులకు విరుద్ధంగా వ్యవహారాలు జరిగాయని ఆమె గుర్తు చేశారు.

లేఖలో, అభ్యర్థుల నుంచి వందలాది ఫిర్యాదులు వచ్చినప్పటికీ టీజీపీఎస్సీ ఎలాంటి చర్య తీసుకోలేదని, అది రాజ్యాంగ పరిరక్షణను అవమానించడం కాబట్టి సుమోటో విచారణ అవసరం ఉందని కవిత సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ను ఆమె కోరారు

